అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, డిసెంబర్ 28 : కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకు ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని బూరుగుపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అవినీతి రహిత పరిపాలన సాగిస్తామని, నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాధ-నర్సయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, సర్పంచుల సాగి రమ్య, పుల్కం స్వరూపరాణి, ఎంపీటీసీ దూలం లక్ష్మి, ఉపసర్పంచ్ ఆడెపు నవ్య, నాయకులు పాల్గొన్నారు.

బూరుగుపల్లిలో ప్రజాపాలనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

వీణవంక: చల్లూరులో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

దరఖాస్తుదారులకు సహకరించాలి

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, డిసెంబర్ 28: తెలంగాణ ప్రభు త్వం ఆరు గ్యారంటీల అమలుకు ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా అధికారులు సహాయ, స హకారాలు అందించాలని హుజూరాబాద్ ఎమ్మె ల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చల్లూరు, వీణవంక, హుజూరాబాద్ మండలం చెల్పూర్‌లో ప్రజాపాలన కార్యక్రమానికి పాడి కౌశిక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, అధికారులకు, ప్రజలకు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీల పథకాలు ప్రజలకు అందేలా అన్ని రకాల సహాయ, సహకరాలు అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. చల్లూరులో పది కౌంటర్లు ఏర్పాటు చేయగా 800 మం ది దరఖాస్తు చేసుకున్నట్లు, వీణవంకలో పది కౌంటర్లు ఏర్పాటు చేయగా 750 మంది దరఖాస్తులు అందజేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ తిరుమల్‌రావు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి డీఈపీఆర్ మ హేశ్వర్, ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాలసాదవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతాశ్రీనివాస్, ఎంపీవో ప్రభాకర్, డీటీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు నీల కుమారస్వామి, పొదిల జ్యోతి-రమేష్, ఎంపీటీసీ ఎలవేన సవితామల్లయ్య పాల్గొన్నారు.

'నమస్తే ఎఫెక్ట్'
జాతీయ రహదారిపై నల్ల మట్టి తొలగింపు

జేసీబీతో నల్ల మట్టిని తొలిగిస్తున్న సిబ్బంది

శంకరపట్నం, డిసెంబర్ 28: జాతీయ రహదారి ఎన్‌హెచ్-563 విస్తరణ పనుల్లో నాణ్యతా లోపంపై ఇటీవల నమస్తే తెలంగాణ దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందన లభించింది. 8 లేన్ల జాతీయ రహదారి నిర్మాణంలో అడుగున ఉన్న నల్ల మట్టిని తీసి తిరిగి అక్కడే చదును చేయడం చర్చనీయాశంగా మారింది. శంకరపట్నం మండలంలోని తాడికల్ నుంచి కేశవపట్నం వే బ్రిడ్జి వరకు నిర్మిస్తు న్న బైపాస్ పనుల్లో రోడ్డు నిర్మాణ నాణ్యతపై పలువురు సందేహం వ్యక్తం చేశారు. దీనిపై నమస్తే కథనాన్ని ప్రచురించింది. దీంతో సదరు నిర్మాణ సంస్థ ప్రతినిధులు బుధవారం నుంచి చదును చేసిన నల్ల మట్టిని తిరిగి జేసీబీల ద్వారా తీసి తరలిస్తున్నారు. ఆయా చోట్ల మొరంతో నింపుతున్నారు.

అందరికి అందుబాటులో ప్రజాపాలన దరఖాస్తులు ఫారాలు: కలెక్టర్

కరీంనగర్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తులు ఫారాలు కావలసినంత అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచామని, దరఖాస్తు ఫారాల కోసం ఎవరు కూడా ఆందోళన చెందొద్దని కలెక్టర్ తెలిపారు. జనవరి 6 వరకు నిర్వహించే ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.

కరోనాపై అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణచౌక్, డిసెంబర్ 28: కరోనా వేరియంట్ జేఎన్-1 వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజియన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాంబట్ల దీపక్‌బాబు అన్నారు. నగరంలోని ప్రెస్‌భవన్‌లో గురువారం పాత్రికేయులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయటకు వెళ్లేటప్పుడు మాస్కులను ధరించాలని, జ్వరం, దగ్గు, జలుబుతో బాధ పడుతున్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇక్కడ హోమియో వైద్యులు డాక్టర్‌మానస, డాక్టర్ డేవిడ్ ఉన్నారు.

సహకార సంఘం సమావేశం

గంగాధర, డిసెంబర్ 28: గంగాధర సహకార సంఘం జనరల్ బాడీ సమా వేశాన్ని చైర్మన్ దూలం బాలాగౌడ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1734 మంది రైతుల నుంచి లక్షా 4 వేల 300 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు తెలిపారు. గంగాధర, బూరుగుపల్లి గ్రామాల్లో కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, డైరెక్టర్లు ఆకుల అంజయ్య, జారతి జమునసత్తయ్య, కోల మల్లయ్య, పొన్నం రాములు, సుంకె వజ్రమ్మ, కార్యదర్శి గాలిపెల్లి రమేశ్ ఉన్నారు.

సౌత్‌జోన్ చెస్ పోటీలకు 'జీనియస్' విద్యార్థులు

కొత్తపల్లి, డిసెంబర్ 28: సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ పోటీలకు, స్థానిక జీనియస్ చెస్ అకాడమీ విద్యార్థినులు ఎంపికైనట్లు కోచ్‌లు కంకటి అనూప్, కనకయ్య తెలిపారు. ఈనెల 21, 22న జరిగిన ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సిరి మేఘన మూడో స్థానం, జేఎన్టీయూ నుంచి బి. తన్మయి మూడో స్థానం, శాతవాహన నుంచి శ్రీనిజ 4వ స్థానం సాధించారని వెల్లడించారు. వీరు ఈనెల 29 నుంచి తమిళనాడులోని చెన్నై అంబేద్కర్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ చెస్ పోటీల్లో ఆడనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినులను జీనియస్ డైరెక్టర్ కనకయ్య, కోచ్ అనూప్ కుమార్, బాధ్యులు సృజన్, తరుణ్,అనూష్ కుమార్, అభిరామ్ అభినందించారు.

టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

హుజూరాబాద్ రూరల్, డిసెంబర్ 28: మండలంలోని సింగాపూర్‌కు చెందిన గాడి అనిల్(29) శ్రీరాం ఫైనాన్స్ జమ్మికుంట బ్రాంచిలో ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం రాత్రి విధులు ముగించుకొని బైక్‌పై స్వగ్రామం సింగాపూర్‌కు వస్తున్నాడు. ఈక్రమంలో తుమ్మనపల్లి బస్టాండ్ సమీపంలోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై బైక్‌ను ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన యువకుడిని హుజూరాబాద్‌లోని దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి రవీందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు.

మెరుగైన విద్యనందించాలి

కార్పొరేషన్, డిసెంబర్ 28: కేసీఆర్ సర్కారు ప్రభుత్వ స్కూళ్లల్లో సకల సౌకర్యాలు కల్పించిందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని సూచించారు. గురువారం 33వ డివిజన్ భగత్‌నగర్‌లోని పోలీస్ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలను మేయర్ సందర్శించారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. ఫర్నిచర్ సమస్యను త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు.

ఆలయాభివృద్ధికి విరాళాలు

చొప్పదండి, డిసెంబర్ 28: మండలకేంద్రంలోని వేంకటేశ్వర మణికంఠాలయ అభివృద్ధికి ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కొత్తగంగారెడ్డి రూ.20,116, పట్టణానికి చెందిన గుర్రం వంశీధర్‌రెడ్డి రూ.10,116, గుర్రం గంగవ్వ-మోహన్‌రెడ్డి రూ.5,116ను విరాళంగా అందించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు చేపూరి సత్యనారాయణగౌడ్, ఉసికె రాజశేఖర్‌రెడ్డి, బత్తిని ప్రశాంత్, ఎన్నం మునీందర్, మేడిమల్లేశం, కట్ట సత్యం, వడ్లకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, బత్తిని సంపత్ పాల్గొన్నారు.

రాముడి అక్షింతలతో శోభాయాత్ర



శోభాయాత్రగా బయలుదేరిన శ్రీరామ సేవకులు

చిగురుమామిడి, డిసెంబర్ 28: అయోధ్య రాముడి అక్షింతలను మండల కేంద్రంలోని పొంబండ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి సుందరగిరి ఆంజనేయస్వామి ఆలయానికి గురువారం స్వామివారి పటంతో సుందరగిరి అయోధ్య శ్రీరామ సేవకులు శోభాయాత్రగా వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ శ్రీరామ సేవకులు జంగ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ రామోజ్ రాజకుమార్, కంది శంకర్, కక్కర్ల సంజీవ్, ఆకుల పద్మ, వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాధాకృష్ణ, కనకయ్య, వెంకటేశ్వర్లు, శరత్, రమేశ్ ఉన్నారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 28: విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) హుజూరాబాద్ శాఖ ఆధ్వర్యంలో గురువారం టీఎస్ ఆర్టీసీ హుజూరాబాద్ డిపో మేనేజర్ (డీఎం) అర్పితకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు బస్సుల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారని, బస్సులు సమయానికి రాక కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్‌కుమార్, నగర సంయుక్త కార్యదర్శులు ఆరిఫ్, రాజు, సచిన్, నగర ఉపాధ్యక్షులు వరుణ్, అభినయ్, చిన్ను, అమిర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీల అమలు కోసమే ప్రజాపాలన

- కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావు
- 33వ డివిజన్‌లో వార్డుసభ ప్రారంభం
- జిల్లా వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ
- జనవరి 6 వరకు గడువు

కరీంనగర్‌లోని భగత్‌నగర్ డివిజన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్ సునీల్‌రావు

హుజూరాబాద్‌టౌన్: 3వ వార్డులో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, పక్కన ఆర్డీవో

కార్పొరేషన్/కరీంనగర్ రూరల్, డిసెంబర్ 28: ఆరు గ్యారెంటీల అమలు కోసమే ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్నదని నగర మేయ ర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. గురువారం 33 వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వార్టర్స్ పభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన డివిజన్ ప్రజాపాలన సభను ప్రారంభించారు. ఈ సం దర్భంగా మేయర్ మాట్లాడారు. ప్రతి డివిజన్‌లో ఒక ఇన్‌చార్జి అధికారి సమక్షంలో ఆరుగురు బల్దియా ఉద్యోగులను నియమించి ప్రత్యేక కౌంటర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డు అవసరమైన వారు ఒక దరఖాస్తును రాసి జతచేసి కూడ ఇవ్వాలని పిలుపునిచ్చారు. జనవరి 6 వరకు గడువు ఉందన్నారు. కమిషనర్ శ్రీనివాస్ ఈఈ కిష్టప్ప, డీఈ మసూద్‌అలీ ఉన్నారు. నగరంలోని భగత్‌నగర్, గోదాంగడ్డ, ఆరెపల్లి, మల్కాపూర్‌ల్లో దరఖాస్తుల స్వీకరణను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. కరీంనగర్ మండలంలోని బొమ్మకల్, చామనపల్లిలో తహసీల్దార్ నవీన్‌కుమార్, సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి ప్రజాపాలనను ప్రారంభించారు. చామనపల్లిలో అదనపు కలెక్టర్ లక్ష్మీప్రసన్న, ఆర్డీవో మహేశ్ పరిశీలించారు.

'ప్రజాపాలన'ను పకడ్బందీగా నిర్వహించాలి

చొప్పదండి/చొప్పదండి,(రామడుగు) డిసెంబర్ 28: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. ఆర్నకొండలో ప్రజాపాలన ప్రక్రియను పరిశీలించారు. మండలంలోని చొప్పదండి, రుక్మాపూర్, చాకుంటలో కార్యదర్శులు, సర్పంచులు దరఖాస్తులు స్వీకరించగా, మున్సిపల్ పరిధిలోని 1,2 వార్డుల్లో బల్దియా కమిషనర్ శాంతికుమార్, అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ చిలుక రవీందర్, ఎంపీడీవో స్వరూప, తహసీల్దార్ నరేందర్, సర్పంచులు పాల్గొన్నారు. రామడుగు మండలం రామడుగు, దేశరాజుపల్లిలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, దరఖాస్తులు స్వీకరించారు. మండల కేంద్రంలో సింగిలివిండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, ఒంటెల మరళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి పరిశీలించారు.

ఇబ్బంది కలుగకుండా చూడాలి

శంకరపట్నం/మానకొండూర్/మానకొండూర్ రూరల్/చిగురుమామిడి, డిసెంబర్ 28: ప్రజాపాలన దరఖాస్తులు సమర్పించేవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ పేర్కొన్నారు కేశవపట్నం, మొలంగూర్‌లో అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. అదనపు కలెక్టర్ జీపీని ఆకస్మికంగా సందర్శించారు. కాగా కొందరు దరఖాస్తు ఫారాలను జిరాక్స్ సెంటర్లలో కొన్నట్లు అదనపు కలెక్టర్‌కు తెలిపారు. ఇక్కడ జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ అనూష, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో బషీరొద్దీన్, డీటీ కిరణ్‌రెడ్డి ఉన్నారు. మానకొండూర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజాపాలనను డీఆర్డీఏ ఏపీడీ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, తహసీల్దార్, టీం లీడర్ రాజుతో కలిసి ప్రారంభించారు. 1161 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ రాజు తెలిపారు. మానకొండూర్ మండలంలోని అన్నారంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. ఏడు కౌంటర్లలో 855 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ డీటీ నవాజ్, ఏఈ ఫరీద్ అహ్మద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శిరీశ, ఏపీవో శ్రీనివాస్, ఎంఈఓ మధుసూదనాచారి ఉన్నారు. చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, బొమ్మనపల్లిలో ఏడు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ వినీతా శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, మండల ప్రత్యేకాధికారి నతానియల్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నర్సయ్య ప్రతిజ్ఞ చేయించారు. బొమ్మనపల్లి లో 502, చిగురుమామిడిలో 567 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

దరఖాస్తు ఫారాలు అందక ఇబ్బందులు

హుజూరాబాద్ రూరల్, డిసెంబర్ 28: చెల్పూర్‌లో ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో పన్నెండువందల కుటుంబాలు ఉండగా 550 దరఖాస్తులు మాత్రమే అధికారులు అందజేశారు. దరఖాస్తు ఫారాలు లేక ప్రజలు రెండు గంటల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొదటి రోజే ఫారాలు అందకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

జమ్మికుంట/హుజూరాబాద్ రూరల్/ఇల్లందకుంట/హుజూరాబాద్‌టౌన్/సైదాపూర్, డిసెంబర్ 28: ప్రభుత్వ పథకాలకు అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని, ప్రతి ఒక్కరి అర్జీలను స్వీకరిస్తామని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్(రెవెన్యూ) తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో స్పెషలాఫీసర్ జనార్దన్‌రావు(డీఈవో) ఆధ్వర్యంలో గురువారం ప్రజా పాలనను ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, హుజూరాబాద్ ఆర్డీవో రాజు పర్యవేక్షించారు. జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్, గండ్రపల్లి, బిజిగిరిషరీఫ్, జగ్గయ్యపల్లిలో ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్ ప్రారంభించారు. తహసీల్దార్ రజని, ఎంపీడీవో కల్పన పలు గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్, బొత్తపల్లి, చిన్నపాపయ్యపల్లిలో ప్రజాపాలన నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో రాజు చెల్పూర్, బొత్తలపల్లిని సందర్శించారు. ఇల్లందకుంట మండలంలోని బోగంపాడు, బుజూనూర్, ఇల్లందకుంటను మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ సందర్శించారు. ఇల్లందకుంటలో 350, బోగంపాడులో 80, బుజూనూర్‌లో 180 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. హుజూరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఒకటో వార్డులో 280, 2వ వార్డులో 240, 3వ వార్డులో 300, 4వ వార్డులో 250 మంది దరఖాస్తు చేసుకున్నారు. మూడో వార్డులో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజు, ప్రత్యేకాధికారి పద్మావతి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే పురపాలక చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య సందర్శించారు. సైదాపూర్ మండలంలోని ఆరెపల్లి, ఆకునూర్, అమ్మనగుర్తి, బొమ్మకల్‌లో తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో పద్మావతి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆరెపల్లిలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ ప్రజాపాలనను పరిశీలించారు.

చిగురుమామిడి లో దరఖాస్తు అందజేస్తున్న గ్రామస్తులు

చొప్పదండి: ఆర్నకొండలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

6వ తేదీలోగా ఫీజు చెల్లించాలి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 28: శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ, ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్షల ఫీజును జనవరి 6వ తేదీలోగా చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ. 300 తో జనవరి 10వ తేదీ లోగా చెల్లించాలని సూచించారు.

వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర

శంకరపట్నం, డిసెంబర్ 28: శంకరపట్నంలో అయ్యప్ప దీక్షాపరులు అయ్యప్ప స్వామి ఆరట్టు శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి వీధుల్లో ఊరేగించారు. అంతకు ముందు అర్చకులు ఉత్సవ విగ్రహాలను కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ ఆవరణలో కోనేటి పవిత్ర జలాలతో చక్రస్నా నం చేయించారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, అయ్యప్ప దీక్షాపరులు ఉన్నారు.

న్యాయవాది కుటుంబానికి ఆర్థిక సాయం

తెలంగాణచౌక్, డిసెంబర్ 28: ఇటీవల మృతి చెందిన న్యాయవాది వేణుగోపాల్‌రావు కుటుంబానికి అల్ ఇండియా వెల్మ అసోసియేషన్ నుంచి రూ. 25 వేలు వితరణ చేసింది. గురువారం నగరంలోని పద్మనాయక వెల్మ సంఘం కార్యాలయంలో సంఘం ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాశ్‌రావు, ఉపాధ్యక్షులు గండ్ర సంపత్‌రావు న్యాయవాది కుటుంబీకులకు అందజేశారు. ఇక్కడ కార్యవర్గ సభ్యులు మాధవరావు, వేణుగోపాల్ రావు ఉన్నారు.

రైస్ మిల్లులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- హుజూరాబాద్ జమ్మికుంటలో సీఎమ్మార్ ధాన్యం కోసం గోదాముల్లో తనిఖీలు
- బియ్యం అమ్ముకుని క్యాష్ చేసుకున్న వైనంపై ఆరా?
- పొద్దుపోయేంత వరకు కొనసాగుతున్న రికార్డుల పరిశీలన

జమ్మికుంట, డిసెంబర్ 28 : స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ ప్రభాకర్ ఆధ్వర్యంలో నలుగురు అధికారుల బృందం హుజూరాబాద్, జమ్మికుంట రైస్ మిల్లులపై గురువారం ఆకస్మిక దాడులు చేసింది. ప్రభుత్వానికి సంబంధించిన సీఎమ్మార్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)కోసం తనిఖీ చేసింది. సీఎమ్మార్ అమ్ముకుని క్యాష్ చేసుకున్న వైనంపై సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. గోదాముల్లో కనిపించని ధాన్యంపై బృందం సభ్యులు ఆరా తీస్తున్నారు. రాత్రి పొద్దుపోయేంత వరకు రికార్డులను పరిశీలించారు.

ఉదయం నుంచి హుజూరాబాద్‌లో..

టాస్క్‌ఫోర్స్ అధికారులు ఉదయం హుజూరాబాద్‌లోని వంశీ, పరమేశ్వర, సాయిట్రేడర్స్, వినాయక, మరికొన్ని మిల్లుల్లో తనిఖీలు చేశారు. సాయంత్రం తర్వాత జమ్మికుంట మండలంలోని కోరపల్లి శివారులోని మహాశక్తి, ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లిలోని సీతారామ రైస్ మిల్లులకు వచ్చారు. ఖరీఫ్ 2022-23 సీజన్‌లో తీసుకున్న సీఎమ్మార్‌ను ప్రభుత్వానికి అప్పగించడం లేదనే ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. అయితే, ఇందులో పలువురు మిల్లర్లు కొన్నేళ్లుగా అసలు సీఎమ్మార్ బియ్యమే పెట్టడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారనే ఫిర్యాదుల మేరకు అధికారులు రంగంలోకి దిగారు. గోదాములు, రికార్డులు పరిశీలించిన అధికారులు.. ఈ సీజన్‌లో పూర్తిగా సీఎమ్మార్ పెట్టాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా ఇప్పటి వరకు మిల్లర్లు తీసుకున్న సీఎమ్మార్, గోదాముల్లో నిల్వలు, రికార్డులకు సంబంధించిన నివేదికను తయారు చేసుకుని వెళ్లినట్లు తెలిసింది. భారీ ఎత్తున సీఎమ్మార్‌ను అమ్మిసొమ్ము చేసుకున్న మిల్లులపై మరోసారి తనిఖీలు చేసేందుకు వస్తామని చెప్పినట్లు సమాచారం. అంతేకాకుండా ధాన్యం వివరాలు వెల్లడించకుంటే కేసుల నమోదుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

4 లక్షల 9 వేల క్వింటాళ్ల సీఎమ్మార్ మాయం?

జమ్మికుంట మండలంలోని మహాశక్తి రైస్ మిల్లుకు రబీ సీజన్‌కు లక్షా 90 వేల క్వింటాళ్లు, ఖరీఫ్ సీజన్‌కు 93వేల 300 క్వింటాళ్లు అలాట్ అయ్యాయి. అలాగే, ఇల్లందకుంట మండలంలోని సీతారామ రైస్ మిల్లుకు రబీ సీజన్‌కు లక్షా 26 వేల 128, ఖరీఫ్‌కు 82 వేల 168 క్వింటాళ్ల ధాన్యం అలాట్ అయ్యింది. అయితే, ఇప్పటి వరకు మిల్లు యజమాని సీఎమ్మార్ ప్రభుత్వానికి పెట్టలేదని, ధాన్యం కూడా మిల్లులో లేదని ఓఎస్డీ ప్రభాకర్ తెలిపారు. అంతేకాకుండా, మిల్లుల్లో తనిఖీ సందర్భంగా ధాన్యం లేదని చెప్పుకొచ్చారు. అయితే, తనిఖీల్లో కొందరి మిల్లుల అక్రమాలను గుర్తించామని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఏది ఏమైనా సీఎమ్మార్‌పై అధికారుల తనిఖీలు హుజూరాబాద్, జమ్మికుంట మిల్లర్లలో వణుకు పుట్టిస్తోంది.

శాస్త్రీయ మ్యాథ్స్ మేజిక్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 28: శాస్త్రీయ మ్యాథ్స్ మేజిక్‌పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం మ్యాజిక్ లెక్చరర్ చంద్రయ్య సూచించారు. స్థానిక క్యాంపులోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో మానవ వికాస వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య పాఠశాల విద్యార్థులకు సైన్స్‌పై అవగాహనను పెంపొందించుకోవడానికి మ్యాజిక్కులు, అదే విధంగా మ్యాథమెటిక్స్ గారడీ లాంటి అనేక సన్నివేశాలు నిర్వహించి విద్యార్థులను అబ్బురపరిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మీనాక్షి, మానవికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య, జిల్లా మాజీ అధ్యక్షుడు బోగం రమేశ్, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు తిరుమల ఉన్నారు.

'రైతుబంధు నిధులు విడుదల చేయాలి'

సైదాపూర్, డిసెంబర్ 28: రైతుబంధు నిధులను రాష్ట్రప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులందరికీ రైతుబంధు ద్వారా పెట్టుబడికి సాయం అందించేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు రైతులందరికీ రైతుబంధు వేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ కొలగని సాగర్, S/o మొండయ్య, తీగలగుట్టపల్లి గ్రామం, కరీంనగర్ మండలం మరియు జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం ప్లాట్ నెం. 188, దీని యొక్క విస్తీర్ణం: 202 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం'లు: 700A, 700F/3, 700G/3, 700H/3, 700I/3, 700J/1, 700C/1, 700D/1, 700E/1, 700K/1, 692/1/9, 692/1/8, 692/1/7, 692/1/6, 692/2/9, 692/2/8, 692/2/7, 692/2/6, చెంజర్ల రెవెన్యూ గ్రామం, ఖాదర్‌గూడెం G.P., మానకొండూర్ మండలం, కరీంనగర్ జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేదీ: 27-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

అక్రమాలపై విచారణ జరపాలి

కార్పొరేషన్, డిసెంబర్ 28: కరీంనగర్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని గురువారం బీజేపీ నాయకులు ఆందోళన చేశారు. అమరవీరుల స్తూపం దగ్గర నుంచి ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు దుర్గం మారుతి మాట్లాడారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై అందినకాడికి దండుకుంటున్నారని ఆరోపించారు.

సీబీఐ విచారణ జరిపించాలి

తెలంగాణచౌక్, డిసెంబర్ 28: నగరంలో చేపట్టిన స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ ఆఫీసు బద్దంఎల్లారెడ్డి భవనంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. మాజీ మేయర్ రవీందర్‌సింగ్ హయంలో చేపట్టిన రూ.1800 కోట్ల అభివృద్ధి పనుల తీర్మానాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేనే హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం

విద్యానగర్, డిసెంబర్ 28: రేనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి జన్మదినం సందర్భంగా గురువారం దవా ఖానలో ఏసీపీ చల్లా ప్రతాప్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీ లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, శాతవాహన లయన్స్ క్లబ్ కరీంనగర్ సంయుక్తంగా నిర్వహించిన క్యాంపులో పీస్ కమిటీ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ గఫార్, లయన్ మేకల అరవింద్‌రావు, పలువురు రక్తదానం చేశారు. రేనే హాస్పిటల్ క్యాలెండర్‌ను ఏసీపీ ఆవిష్కరించారు. ఇక్కడ హాస్పిటల్ ఎండీ డాక్టర్ రజనీ ప్రియదర్శిని, మెడికల్ సూపరింటెండెంట్ రవీంద్రా చారి ఉన్నారు.

భూతగాదాల్లో ఏడుగురిపై కేసు

వీణవంక, డిసెంబర్ 28: మండలంలోని చల్లూరులో భూతగాదాల్లో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సార్ల శ్రీనివాస్‌కు చెందిన వ్యవసాయ భూమిలోనికి అదే గ్రామానికి చెందిన ఎండీ అప్సర్, వారి కుటుంబసభ్యులు ఆరుగురు ప్రవేశించి దున్నుతున్నారు. ఎందుకు దున్నుతున్నావు అని అడిగినందుకు కులం పేరుతో దూషించి, చంపుతామని బెదిరించారు. బాధితుడు సార్ల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

గంగాధర, డిసెంబర్ 28 : ఈ నెల 30న కరీంనగర్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ పుల్లా అభిలాష్ పేర్కొన్నారు. ప్రమాదాలు, చీటింగ్, భార్యభర్తల తగాదాలు, దొంగతనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కారానికి చక్కని అవకాశమని వెల్లడించారు. ఫిర్యాదు దారుడు, నేరస్తుడు ఇద్దరు తమ ఆధార్ కార్డులను తీసుకొని కరీంనగర్‌లోని కోర్టుకు హాజరుకావాలని సూచించారు.

వృద్ధాశ్రమంలో సీనియర్ సివిల్ జడ్జి

కలెక్టరేట్, డిసెంబర్ 28 : పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల వసతి గృహాన్ని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ గురువారం సందర్శించారు. ఇక్కడి సౌకర్యాలను పరిశీలించారు. వృద్ధులు, దివ్యాంగులకు పండ్లను పంపిణీ చేశారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్, వృద్ధాశ్రమం వార్డెన్ రాధిక ఉన్నారు.